



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

**ఎన్టీఆర్ కృష్ణా**

సోమవారం 16 మార్చి 2026 పేజీలు 8


# పీ4తో పేదరికం నుంచి పురోగతి వైపు




**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 15, మేజర్ న్యూస్ :** జిల్లాలో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని.. మార్గదర్శుల చేయూతతో బంగారు కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని, ఇంత మంచి కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) జిల్లా శాఖ అందిస్తున్న భాగస్వామ్యం గొప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యాలయంలో పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శుల సహకారంతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ను కలెక్టర్ లక్ష్మీశ.. ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి, అడ్వాన్స్ ఆక్వా బయోటెక్నాలజీస్ చైర్మన్ డా. పి.శ్రీనివాసులు, ఐఆర్‌సీఎస్ రాష్ట్ర శాఖ చైర్మన్ వైడీ రామారావు, జిల్లా శాఖ చైర్మన్ డా. జి.సమరం తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4తో సహా వివిధ సేవా కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో జిల్లా కమిటీ విశేష కృషిచేస్తోందన్నారు. గౌరవ సీఎం పిలుపుతో వివిధ రంగాల్లోని ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, సేవాతత్పరులు పెద్దఎత్తున ముందుకు వస్తున్నారన్నారు. జిల్లాలో దాదాపు 78 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని.. అయిదువేల మంది మార్గదర్శులు రిజిస్టర్ అయ్యారని తెలిపారు. మార్గదర్శులు అందించే

**జిల్లాలో విజయవంతంగా పీ4 కార్యక్రమం అమలు**

**రెడ్ క్రాస్ జిల్లా శాఖ భాగస్వామ్యం భేష్**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

సహకారంతో వస్తున్న ఫలితాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మరింత ముందడుగు వేసేలా చొరవచూపుతున్నట్లు తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సేవాభావంతో ఆపన్నులకు అభయహస్తం అందిస్తూ ముందుకు సాగుతున్న రెడ్ క్రాస్ సొసైటీ ఏ కార్యక్రమం చేపట్టినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని

మిగతా 2లో

# నగరాభివృద్ధికి అడ్డంకి వైసీపీ

**ఆ పీడ విరగడ కాబోతుంది**

**ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతి ప్రాంతానికి ముఖ ద్వారంగా ఉన్న విజయవాడ నగర అభివృద్ధికి అడ్డంకి కార్పొరేషన్‌లో వైసీపీ అని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) అన్నారు. రాష్ట్రానికి పట్టిన పీడ వైసీపీ ఏడాదిన్నర క్రితం విరగడ అయిందని, మరో రెండు రోజుల్లో విజయవాడ నగరానికి పట్టిన వైసీపీ పీడ విరగడ కాబోతుందని ఎంపీ చెప్పారు.

2లో

**ముస్లిం మైనారిటీలకు**

# అండగా కూటమి

**ప్రభుత్వ ఇఫ్తార్ విందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన ఎంపీ కేశినేని శివనాథ్**

**మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తో కలిసి రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎంపీ శివనాథ్**



విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ : ముస్లిం మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని చెప్పారు.

మిగతా 7లో



**మైనార్టీ కుటుంబాలకు**

# రంజాన్ తోఫా

**● ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : ఆదివారం ఉదయం 10 గం .లకు 28వ డివిజన్ భాను నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ వీరమాచినేని లలితా కిషోర్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని 100 మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫాను, 29వ డివిజన్

7



**ఐక్యతకు, సౌభ్రాతృత్వాన్ని నిదర్శనం**

# రంజాన్

**పవిత్ర ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉంది**

**మచిలీపట్నంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా మచిలీపట్నం ఇంగ్లీష్ పాలెంలో డాక్టర్ హసీం బేగ్ ఆధ్వర్యంలో గౌస్య మసీదులో నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్

2

# పీ4తో పేదరికం నుంచి పురోగతి వైపు







(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ అందిస్తున్న సేవలు అనేక మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ కళాశాల విద్యార్థులను కూడా కార్యక్రమాల్లో పెద్దఎత్తున భాగస్వాములను చేయాలన్నారు. అడ్వాన్స్ ఆక్వా బయోటెక్నాలజీస్ ఛైర్మన్ డా. పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ చేస్తున్న సేవలను స్వయంగా చూశానని, ఈ కార్యక్రమంలో తనవంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.రామచంద్రరాజు, జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం తదితరులు రెడ్‌క్రాస్ సేవలను, భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. పీ4 కార్యక్రమం ద్వారా ఎన్నో పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా శాఖ వైస్‌ఛైర్మన్ డా. వెలగా జోషి, సెక్రటరీ ఇ.చిట్టిబాబు సభ్యులు బలరాం, జయరాజు, భాష్యం జోషి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి అడ్డంకి వైసీపీ





(మొదటిపేజీ తరువాయి)

తూర్పు నియోజకవర్గంలోని నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీలో... యూత్ హాస్టల్ ఖాళీ స్థలాన్ని స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తో కలసి పార్లమెంటు సభ్యులు కేసినేని చిన్ని ఆదివారం పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు నేతృత్వంలో జరిగిన ఈ పరిశీలన అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విజయవాడ నగర అభివృద్ధికి కూటమి పార్టీ ప్రజా ప్రతినిధులుగా కృషి చేస్తున్నామన్నారు. కానీ కార్పొరేషన్ పాలక పక్షంగా ఉన్న వైసీపీ అడుగడుగునా విజయవాడ నగర అభివృద్ధికి అడ్డుపడుతుందని చెప్పారు. నగర అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేస్తే కౌన్సిల్లో ఆమోదించడానికి కూడా వైసీపీ ఒప్పుకోలేదు అన్నారు. నగరంలో ప్రజలకు ఉపయోగపడే రోడ్లు వేయడానికి కూడా వైసీపీ పాలకపక్షం అడ్డుపడిందన్నారు. రోడ్లకు పేర్లు పెట్టుకోవడానికి, అందిన కాడికి దోచుకోవడానికి వైసీపీ ప్రజాప్రతి నిధులు చూశారన్నారు. ఇక విజయ వాడ నగరానికి మోక్షం వచ్చిందని, మరో రెండు రోజుల్లో వైసీపీ పెత్తనం కార్పొరేషన్ లో ముగుస్తుంది అన్నారు. స్పెషల్ అధికారి పాలనలో ప్రభుత్వం ఆధీనంలోకి కార్పొరేషన్ వస్తుందని చెప్పారు. విజయవాడ నగర అభివృ ద్ధికి ఇక అడ్డంకి తొలగినట్టే నని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు రాబోయే 30 సంవత్సరాల పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా విజయవాడ నగర అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ప్రత్యేకించి యు జి డి, స్ట్రాం వాటర్ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వసతి, రహదారుల నిర్మాణం తదితర ప్రజా అవసరాల పై ముందుగా దృష్టి సారిస్తామన్నారు. ఆ క్రమంలోనే ప్రస్తుతం వెటర్నరీ కాలనీలో ఉన్న కేంద్ర ప్రభుత్వ పరిధిలోని స్థలాన్ని నగర ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పరిశీలన చేస్తున్నామని వివరించారు. విజయవాడ నగరంలో ఖాళీ స్థలాల కొరత ఉందని, ఇక్కడ ఉన్న ఖాళీ స్థలాన్ని ఆటస్థలంగా, వాకింగ్ ట్రాక్లు, వివిధ క్రీడా కోర్టులు ఏర్పాటు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... నగర వాసులకు ఉపయోగపడేలా స్థలాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఈ స్థలంలో గతంలో యూత్ హాస్టల్ భవనం ఉండేదని, భవనం శిధిలావస్థకు చేరడంతో ఇటీవల కూల్చి వేయడం జరిగింది అన్నారు. ఆ స్థలంలో భారీ నిర్మాణాల కాకుండా వివిధ రకాల క్రీడా కోర్టులు, వాకింగ్ ట్రాక్, చిన్నపిల్లలు ఆడుకునేలా ఆట పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, స్థల పరిరక్షణకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ ఖాళీ స్థలాన్ని ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని స్థానికుల అభిప్రాయానికి గౌరవం ఇచ్చి స్థల పరిశీలనకు వచ్చిన పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ కాలనీ, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ తదితర కాలనీలకు చెందిన పెద్దలు నల్లూరి సుబ్బారావు, స్వర్ణ ఆంజనేయులు, మలినేని రంగ ప్రసాద్, ఎలమంచిలి ఉమామహేశ్వరరావు, కరణం మోహన్, వెంకటేశ్వరరావు, సురేష్, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు, సౌభ్రాతృత్వాన్ని నిదర్శనం రంజాన్





(మొదటిపేజీ తరువాయి)

విందులో పాల్గొని ఉపవాస దీక్ష విరమణలో భాగస్వామ్యం అయ్యారు. మంత్రి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు తెల్లవారు జాము నుండి సాయంత్రం వరకు నీరు కూడా తాగకుండా ఉపవాస దీక్ష (రోజా) పాటించడం వారి అపారమైన భక్తి, నియమ నిష్ఠలకు నిదర్శనమని పేర్కొన్నారు. సూర్యాస్తమయం అనంతరం మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించి, ఖర్జూరం, గంజి వంటి సంప్రదాయ ఆహారంతో ఉపవాసాన్ని విరమిస్తూ అందరూ కలిసి ఇఫ్తార్ విందు చేయడం సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న గొప్ప సంప్రదాయమని తెలిపారు. ఇఫ్తార్ విందు పరస్పర ప్రేమ, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించే పవిత్రమైన సందర్భమని మంత్రి అన్నారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు కలిసి పాల్గొని సామాజిక సౌహార్దాన్ని బలపరచడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), మార్కెటింగ్ యాడ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ మున్సిపల్ ఛైర్మన్ మొట్టమోరీ బాబు ప్రసాద్, పిప్పళ్ళ వెంకన్న, జనసేన పార్టీ నాయకులు మాదివాడ రాము, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు అజీమ్, మాజీ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఇలియాస్ పాషా, ఇతర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీల అభివృద్ధి ఆకాంక్షించేది టీడీపీ

**ఉయ్యూరు మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం సందర్భంగా ఉయ్యూరు మున్సిపాలిటీ 18 వార్డ్ లో అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో 50 మంది పేద కుటుంబాలకు చీర, రంజాన్ తోఫా రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు ఈ రంజాన్ మాస నేలని ఉపవాస దీక్షలతో చేపట్టి ఎంతో పవిత్రంగా భావిస్తూ పూర్తి చేస్తూ ఉంటారని, మరి ఈ నెల అంతా కూడా మంచి సేవా కార్యక్రమాలతో పేద ప్రజలకు తోచిన సహాయం చేయడం శుభ సూచకమని , గతంలో నారా చంద్రబాబు నాయుడు రంజాన్ తోఫా అని రంజాన్ పండుగ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిం దని, ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ఆలోచించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని అన్నారు. ఈ రోజున 50 మందికి నజీర్ ఆధ్వర్యంలో చీర, రంజాన్ తోఫా ఇవ్వడం జరుగుతుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ జంపాన పూర్ణచంద్ర రావు, తెదేపా సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, బూరెల నరేష్, వికృతి రాజా, భాషి, రషీద్, జబి, శివ సాయి, ఇస్మాయిల్, రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పం గొప్పది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** స్వగ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పం గొప్పదని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామచంద్రాపురంలో సీతారామ సేవా ట్రస్ట్ చైర్మన్ బచ్చు సూర్యకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్ ఫెడ్ జనరల్ మేనేజరుగా విధులు నిర్వహించిన బచ్చు ఆదినారాయణ స్వగ్రామంలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు పటిష్ట ఏర్పాట్లతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. సీతారామ సేవా ట్రస్టుకు కోరమండల్ సంస్థ సహకారం అందించటం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన దాత, మార్క్ ఫెడ్ విశ్రాంత జీఎం బచ్చు ఆదినారాయణ, ప్రముఖులు మత్తి శ్రీనివాసరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, గ్రామ సర్పంచ్ వాకా రమేష్, ఎంపీటీసీ బొప్పన భాను, ఉప సర్పంచ్ బచ్చు ఆంజనేయులు, కోరమండల్ జోనల్ హెడ్ చక్రవర్తి, జీఎం సచ్చితానంద రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, ఐరేపల్లె పిచ్చేశ్వరరావు, వార్డ్ సభ్యులు కమ్మిలి సాయి భార్గవ, టీడీపీ, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కమ్మిలి రమేష్, మత్తి మావూరి కృష్ణయ్య, మత్తి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తలారి రమాదేవి ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించిన కూటమి నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** టీడీపీ నాయకులు తలారి రాంబాబు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తలారి రమాదేవి ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించిన కూటమి నాయకులు మచిలీపట్నం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తలారి రమాదేవి ప్రధమ వర్ధంతినిపురస్కరించుకొని వారి స్వగృహం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంతాప సభలోకూటమి నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తలారిరాంబాబు పల్లపాటి సుబ్రహ్మణ్యం, ఇలియాస్ బాష,మంచాల రాంబాబు, ముంతారవీంద్ర, దేవనూరివీర బాబు,గడ్డంరాజు పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావుకు పితృవియోగం



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుమ్మరి సాధికారక సమితి డైరెక్టర్ బొమ్మన కోటేశ్వరరావు తండ్రి నారాయణరావు ఆదివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు టీడీపీ నాయకులు నారాయణ రావుకు నివాళులు అర్పించి కోటేశ్వరావును పరామర్శించారు సోమవారము అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్:** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. ఉచిత హోమియోపవతి వైద్యశిబిరంలో డాక్టర్ మణికంఠ 60 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత కంటి శుక్లముల నిర్ధారణ శిబిరంలో డాక్టర్ మోహనరావు 40 మందిని పరీక్షించి 14 మందిని ఐఓఎల్ ఆపరేషన్లకు గుర్తించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వరదా రాజశేఖర్, జూపూడి కిరణకుమార్, జల్లూరి నరేంద్ర, గోళ్ల వెంకటరత్నం, తమ్మన సతీష్ కుమార్, దింటకుర్తి జ్యోతి, జయలక్ష్మి, సత్యవాణి, కుసుమలు పాల్గొని సేవలందించారు.

## కోమటి జయరాంకు శుభాకాంక్షలు తెలిపిన బొబ్బా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన ఎన్నారై కోమటి జయరాంను సీనియర్ తెలుగుదేశం నేత, పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ ప్రత్యేకంగా అభినందించారు.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవాసాంధ్రుల సేవలను మరింతగా విస్తరించేందుకు జయరాం కృషి చేయాలని, రాష్ట్రంలో ఎన్నారైల ద్వారా పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వానికి , ప్రవాసాంధ్రులకు మధ్య వారధిగా పని చేయాలని ఈ సందర్భంగా గోవర్ధన్ అభిలషించారు.. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో బొబ్బా గోవర్ధన్ చేస్తున్న సేవలను కోమటి జయరాం ప్రశంసించారు.

# వయోజనులకు"అక్షరాంధ్ర" పరీక్షలు




**మొవ్వ, మేజర్ న్యూస్ :** గ్రామాలలో నిరక్షరాస్యత నిర్మూలనకు డిసెంబర్ నెల నుంచివయోజనాలకు నిర్వహిస్తున్న అక్షరాంధ్ర (అనియుతవిద్య) కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న వారికి ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మండలంలో వెలుగు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొనసాగిన "ఉల్లాస్-నవభారత సాక్షరతా కార్యక్రమం. మదింపు పరీక్ష"కు 1700 మంది వయోజనులు హాజరైనట్లు వెలుగు ఏ.పీ.ఓ. పి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 21 గ్రామాలలో గల48 ప్రాథమిక పాఠశాలలు, రెండు యూపీ పాఠశాలలు, 9 జిల్లా పరిషత్ పాఠశాలను, ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షలుకుఅంగన్వాడి కార్యకర్తలు, విఓఏలు, అక్షరాంధ్ర వాలంటీర్ల పర్యవేక్షణలో కొనసాగాయి. మండలంలోని పరీక్షా కేంద్రాలను సీ.సీ.లు. ఏ అమ్మాజీ, జ్యోతి, సంతోష రేఖ పరిశీలించారు.దీనిలో భాగంగా కూచిపూడి 4 అంగనవాడికేంద్రాల కార్యకర్తలు ఆర్.నాగమణి, టి.సుజ్ఞానం, బి.వీర కుమారి, ఎం.సరస్వతిలు విఓఏలు ఓరుగంటిలక్ష్మి, పీ.భూలక్ష్మి, కొక్కిలిగడ్డ.రాణి, వాలంటీర్లు వేములమడ.రాజ్యలక్ష్మి, అన్నం.హైమావతి, పొదిలి. నాగమణి పరీక్షలు నిర్వహించారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీస్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయి. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## 16న పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 15, మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా డివిజనల్, మండలస్థాయిలో రెవెన్యూ క్లినిక్ లు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజలు తమ రెవెన్యూ అర్జీలను ఈ క్లినిక్‌లలో అందజేయాలని సూచించారు. అర్జీదారులు తమ అర్జీలను వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఱ వెబ్సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## పామర్రులో ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్ :** బహుజనుల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత కాన్షిరామ్ బహుజనులకు నిజమైన దైవమని ప్రముఖ న్యాయవాది, అంబేద్కరిస్ట్ పులి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం పామర్రులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద కాన్షిరాం జయంతి వేడుకలను బహుజనుల సమాఖ్య నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థలో సాంఘిక దురాచారాన్ని రూపుమాపి బహుజనులకు పాలనారంగంలో అవకాశం కల్పించిన మహనీయుడు కాన్షిరాం అన్నారు. తొలుత పులి శ్రీనివాసరావు కార్యాలయంలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పామర్రు సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెగ్గం ప్రసాదరావు, బి ఎస్ పి సీనియర్ నాయకులు గోపి నాయక్, పామర్రు నియోజకవర్గ సీనియర్ నాయకులు దాసరి భాను కుమార్, రామనాథ్, పి.ఎం.ఎస్. ప్రసాద్, సి.పి.యం.పామర్రు మండలం మాజీ కార్యదర్శి దునుకు రఘునాధరావు, నాగమల్లేశ్వరరావు, అల్లంశెట్టి అంజిబాబు, రమణ, కాకి కిరణ్, బోధిసత్య ఫౌండేషన్ అధ్యక్షులు వెంకట్, ఆర్గనైజర్ గంగాధర్ తదితరులు పాల్గొని కాన్షిరాం కు నివాళులు అర్పించారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి





## లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** ఆదివారం సాయంత్రం బీఆర్టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ మధురా నగర్‌కు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మొత్తం 2,55,314 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. అలాగే 23వ డివిజన్ కు చెందిన ఎస్. సురేంద్ర అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్యం, ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితుల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అవసర సమయంలో ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలబడి సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకుని వాటిని వినియోగించుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమరజీవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం



## ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** సింగ్ నగర్‌లో ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించి అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానుభావులని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన ఘట్టమని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం, భాషా గౌరవం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను ప్రతి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిదని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.

ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలుగు జాతి ఐక్యతను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అమరావతిలో జరిగే ప్రధాన కార్యక్రమాన్ని లైవ్ ప్రసారం ద్వారా వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుండి అమరావతిలో నిర్వహించే ఈ వేడుకకు బస్సు మార్గాన్ని కూడా ప్రజలకు ఏర్పాటు చేశామని బస్ పాయింట్లు 64,63,62 డివిజన్లకు రాజీవ్ నగర్ ఆయుర్వేదిక్ వైద్యశాలను వద్ద... 61,60,59,58 డివిజన్లకు అజిత్ సింగ్ నగర్ బసవ పున్నయ్య స్టేడియం వద్ద... 57,36, 33,32,31,30,29 డివిజన్లకు ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సెంటర్ వద్ద... 28,27,26, 25,24,23,1 డివిజన్ లకు బీఆర్టీఎస్ రోడ్డు రైల్వే క్వాటర్స్ వద్ద ఏర్పాటు చేయడమైనది దయచేసి అందరూ గమనించి సకాలంలో పైన తెలిపిన పాయింట్లకు చేరుకోవలసినదిగా కోరుచున్నాము. అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటేలా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కోరారు.

# ఇఫ్తార్ విందుతో మత సామరస్యాన్ని చాటిన పుట్టగుంట





**హనుమాన్ జంక్షన్, మార్చి 15, మేజర్ న్యూస్ :** మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన భారతదేశంలో అన్ని మతాలకు సముచిత గౌరవం లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని గౌరవించుకుంటూ ఇతర మతాలను కూడా గౌరవించే సంప్రదాయం భారతదేశంలో ఉండటం గొప్ప విషయమని అన్నారు. ఆదివారం సాయంత్రం బొమ్ములూరు గ్రామంలో తన ఐఎన్‌సి 1947 లెదర్ ఇండస్ట్రీలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు స్వయంగా హలీమ్, అల్పాహారం అందించి ఆతిథ్యాన్ని చూపించారు. కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తూ మత సామరస్యాన్ని చాటుతున్న పుట్టగుంట సతీష్ కుమార్ అభినందనీయులు అని కొనియాడారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామిక వేత్త పుట్టగుంట ఆతీష్, ఫ్యాక్టరీ ప్రతినిధులు వేజెండ్ల ప్రతాప్, గోగినేని శ్రీధర్, లింగం స్వామి వెంకట్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు నందిగుం స్వామి, తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు 789 మంది విద్యార్థులు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలకు చల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు సర్వం సిద్ధమయ్యాయి. చల్లపల్లి మండలంలో మొత్తం 789 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. చల్లపల్లి మండలంలోని ఐదు జిల్లా పరిషత్ హైస్కూల్స్ విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థినిలు, చల్లపల్లి రాజా హైస్కూల్(ఎయిడెడ్) విద్యార్థులతోపాటు ప్రవేటు విద్యా సంస్థల విద్యార్థులు కలిపి మొత్తం నాలుగు కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. చల్లపల్లి రాజా హైస్కూల్లో 12 తరగతి గదుల్లో 280 మంది, చల్లపల్లి విజయ అకాడమీలో 11 తరగతి గదుల్లో 217 మంది, రామా నగరం శ్రీచైతన్య విద్యాసంస్థలో 11 గదుల్లో 230 మంది, మాజేరు జడ్పీహైస్కూల్లో మూడు గదుల్లో 62 మంది మొత్తంగా 789 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాలను ఎమ్మీవోలు కె.సుజాత, పి.వెంకటేశ్వరరావులు ఆదివారం పరిశీలించి అక్కడ చేసిన ఏర్పాట్లు చూశారు.

## ధూమపానం కన్నా వేపింగ్ తక్కువ ప్రమాదం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆహారం, పర్యావరణం, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం కోసం ఫ్రెంచ్ ఏజెన్సీ ఇటీవల సమగ్ర శాస్త్రీయ అంచనాను విడుదల చేసింది. ఇది సంప్రదాయ ధూమపానం కన్నా వేపింగ్‌తో ఆరోగ్యానికి చాలా తక్కువ ప్రమాదాలు ఉన్నాయని ధ్రువీకరించింది. అలాగే, ఇది ప్రమాద రహితం కాదని తేటతెల్లం చేసింది. వేపింగ్ విషపూరిత ప్రభావాన్ని పరిశీలించే 2,500 కన్నా ఎక్కువ అధ్యయనాల సమీక్ష ఆధారంగా ఈ విషయంలో ఒక అంచనాకు వచ్చింది. వేపింగ్, ధూమపానం మధ్య ప్రాథమిక వ్యత్యాసం పొగాకు దహనం లేకపోవడంలోనే ఉందని ఏజెన్సీ నొక్కి చెబుతుంది. సంప్రదాయ సిగరెట్లు పొగాకును కాల్చివేస్తాయి. అధిక స్థాయిలో విషపూరిత, క్యాన్సర్ కారక సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తాయి. వాటితో పోల్చితే, ఇ-సిగరెట్లు చాలా తక్కువ హానికరమైన పదార్థాలను కలిగి ఉన్న ఏరోసోల్‌ను ఉత్పత్తి చేయడానికి ద్రవాన్ని వేడి చేస్తాయి. అలాగే, చాలా తక్కువ సాంద్రతలలో ఉంటాయి. ఈ గణాంకాలు ధూమపానం చేయని వారికి వినోద ఉత్పత్తిగా కాకుండా, ధూమపానం చేసేవారికి వేపింగ్ ప్రధానంగా హాని తగ్గించే సాధనంగా మిగిలిపోయిందని బలపరుస్తున్నాయి. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో సాక్ష్యం ఆధారిత ఆరోగ్య సంరక్షణలో లెక్చరర్, సీనియర్ పరిశోధకుడు జోనాథన్ లివింగ్‌స్టోన్-బ్యాంక్స్, పీహెచ్‌డీ మాట్లాడుతూ, "ఇ-సిగరెట్లు పూర్తిగా సురక్షితంగా ఉండే అవకాశం లేనప్పటికీ, అవి పొగాకు కన్నా చాలా సురక్షితమైనవని మనం ధీమాతో ఉండవచ్చు" అని తెలిపారు.

## రౌడీషీటర్లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్



**విజయవాడ క్రైం. మేజర్ న్యూస్ :** నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు నార్త్ ఏ.సి.పి. పి.సత్యానందం నార్త్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లు, లా & ఆర్డర్ సస్పెక్ట్‌లు, చెడు నడత వ్యక్తులకు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి. మాట్లాడుతూ నేరాలకు దూరంగా ఉండాలి, సత్ప్రవర్తనతో జీవించాలి. అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు. గంజాయి, మత్తుపదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటాం. చెడు వ్యసనాలను మాని, మంచి నడవడికను అలవర్చుకోవాలి. రౌడీషీటర్లపై, క్రైమ్ సస్పెక్ట్‌లపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుంది. ఎటువంటి గొడవలు, నేరాలలో పాల్గొన్నా వెంటనే లీగల్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు.





# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

**నార్త్ ఏ.సి.పి. పి. సత్యానందం**







**విజయవాడ క్రైం. మేజర్ న్యూస్ :** నగరంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చూడాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఏ.డి.సి.పి. రామకృష్ణ పర్యవేక్షణలో నార్త్ డివిజన్ ఏ.సి.పి. పి.సత్యానందం స్వీయ పర్యవేక్షణలో లా &ఆర్డర్, టాస్క్ ఫోర్స్, ఎస్.బి., సి.ఏ.ఆర్. సిబ్బందితో కలిసి పలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రాత్రి సమయంలో అజిత్ సింగ్ నగర్, నున్న పోలీస్ స్టేషన్ల పరిధిలోని క్రైమ్ హాట్ స్పాట్స్ పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలను నిర్వహించారు.

గత రెండు రోజులలో జరిగిన ప్రత్యేక తనిఖీలలో 24 మందిని ఒపెన్ ప్రదెసాలలో మద్యం సేవించి న్యూసెన్స్ చేయు వారిని, సరైన రికార్డులు లేని 20 బైకులను, ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న ఒక కారును, 45 మంది అనుమానితులను విచారించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపరాధని, ద్విచక్ర విధిగా హెల్మెట్ ధరించాలని, నగరంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు పరిరక్షణే ధ్యేయంగా తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.









# నిరంతర గస్తీ పర్యవేక్షణలో ఎన్.టి.ఆర్.జిల్లా

**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు**







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చూడాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్, ఏ.డి.సి.పి.లు రామకృష్ణ, ఎం.బి.ఎం. మురళీకృష్ణ పర్యవేక్షణలో ఆయా డివిజన్ల ఏ.సి.పి. వారి వారి సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో క్రైమ్ హాట్ స్పాట్స్ పరిసర ప్రాంతాలలో తనిఖీలను నిర్వహించినారు. ఈ తనిఖీలలో అనుమానిత వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా బార్లు, వైన్ షాప్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించి యజమానులకు నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపరాధని, ద్విచక్ర విధిగా హెల్మెట్ ధరించాలని, నగరంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు పరిరక్షణే ధ్యేయంగా తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.














# ముస్లిం మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం







(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ నాయకులు, ముసాఫిర్ ఖానా సెక్రెటరీ షేక్ అమానుల్లా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నైజాం గేట్ సెంటర్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ కు ముస్లిం మైనారిటీలు ఘన స్వాగతం పలికారు. స్థానిక మహిళలు మంగళహారతులతో ఆహ్వానించారు. పేద ముస్లిం మైనార్టీల కుటుంబాల వారికి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తో కలిసి ఎంపీ కేశినేని చిన్ని రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు..

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) మాట్లాడుతూ... ముస్లిం మైనారిటీలకు పవిత్ర మాసం రంజాన్ మాసం అని అన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఉపవాస దీక్ష చేపట్టి అల్లాహ్ కృప కోసం ప్రార్థన చేస్తారన్నారు. పేద ముస్లిం కుటుంబాల వారు సైతం సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఇలా అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండే నగరం విజయవాడ నగరం అని, ఇటువంటి సాంస్కృతి దేశంలో ఎక్కడా లేదన్నారు. పెద్ద ముస్లిం కుటుంబాల వారికి రంజాన్ తుఫాను అందించేందుకు ముందుకు వచ్చిన నాయకులు అమానుల్లా ఖాన్ ను ఎంపీ అభినందించారు. ఈనెల 16వ తేదీన సోమవారం సాయంత్రం విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్లో జరగనున్న ప్రభుత్వ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మాట్లాడుతూ... సర్వమత సమ్మేళనం విజయవాడ నగరం అన్నారు. ఏ మతమైనా ఏ కులమైనా విజయవాడ నగరంలో అన్ని పండుగలు కలిసిమెలిసి జరుపుకుంటారన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు జరుగుతున్నాయన్నారు. తిరువూరు వంటి చోట మూడు వేల మందికి ఇఫ్తార్ విందు ఇచ్చి ముస్లిం పక్షపాతి అని కేశినేని చిన్ని నిరూపించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగుజాడల్లో ముస్లింల అభ్యున్నతి కాంక్షించే నాయకుడు ఎంపీ చిన్ని అని చెప్పారు. కార్యక్రమం నిర్వాహకుడు అమానుల్లా ఖాన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరములుగా రంజాన్ మాసంలో పేద ముస్లిం ప్రజలకు రంజాన్ తోఫా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే కరీముల్లా, రాష్ట్ర నాయకులు ఫైజాన్, ఫిరోజ్, రాష్ట్ర స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్, మైనార్టీ సెల్ 55వ డివిజన్ అధ్యక్షుడు జాహీద్, 54వ డివిజన్ అధ్యక్షుడు హాజీబ్, మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షుడు పాల మాధవ, మహిళా విభాగం నాయకులు పి.పద్మ, నంద కుమారి, స్థానిక నాయకులు రమణ, సంతోష్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సప్ నుంచే ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్ట్రేషన్లు

**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 15, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పౌర సహాయక సేవ వ్యవస్థ 'మన మిత్ర' వాట్సప్ నంబర్ 9552300009ద్వారా ఆరోగ్య సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈ నంబర్కు వాట్సప్లో 'హాయ్' అని మెసేజ్ చేస్తే చాలు.. పొందాల్సిన ఆరోగ్య సేవల మెనూ తెరుచుకుంటుంది. అందులో 'ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ అపాయింట్మెంట్ సేవలు (ఓఆర్ఎస్)'ను ఎంచుకుంటే. .జిల్లా, ఆసుపత్రి, విభాగం, తదితర ఆప్షన్లు కన్పిస్తాయి. ఆధార్తో అనుసంధానమైన మొబైల్ నంబర్ నమోదు చేయ గానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ కావాలి. మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ, ఈ-మెయిల్, చిరునామా,పిన్ కోడ్, జిల్లా, రాష్ట్రం వివరాలు సమర్పించాలి. అంతే,టోకెన్ నంబర్ జనరేట్ అవుతుంది. చివరి నాలుగు నంబర్లు నమోదు చేస్తే.. అపాయింట్మెంట్ బుక్ అవుతుంది. దాని ఆధారంగా కేటాయించిన సమయంలో ఆసుపత్రికి వెళ్లి వైద్యసేవలు పొందొచ్చు. సాధారణంగా అయితే, రోగి లేదా రోగి బంధువు ఆసుపత్రికి వెళ్లి ఓపీ టోకెన్ కోసం వరుసలో నిల్చోవాలి. వైద్యులను సంప్రదించాక మందుల కోసం మరోసారి క్యూలైన్లో నిల్చోవాలి. పైగా వెళ్లిన రోజు ఆ స్పెషలిస్ట్ వైద్యుల అందుబాటు, మందుల లభ్యతపై సరైన సమాచారం లేకపోతే ఆసుపత్రికి వెళ్లినా, పని కాకపోవచ్చు.

**రక్త నిల్వలు, మందుల వివరాలకు..**

'ఆరోగ్య శాఖ'లో రక్త నిల్వల ఆప్షన్ను ఎంచుకుని జిల్లా పేరు నమోదు చేయాలి. ఏ, బీ, ఏబీ, ఓ, ఓహెచ్ రకాల పాజిటివ్, నెగె టివ్ రకాల రక్తం నిల్వల లభ్యత సమాచారం వస్తుంది. దీని ఆధారంగా అత్యవసర వేళల్లో సేవలు పొందొచ్చు.

ఇందులోనే ఔషధాలు శస్త్రచికిత్స సామగ్రి లభ్యత సమాచారం ఎంచుకుని జిల్లా, ఆసుపత్రి వివరాలు సమర్పిస్తే, ఆయా ఆసుపత్రుల్లో మందులు, సర్జికల్స్ నిల్వల సమాచారం వస్తుంది.

**ఆరోగ్య కార్డుల సేవలకు..**

మన మిత్ర వాట్సప్లో 'ఆరోగ్య కార్డు సేవలు' ఎంచుకుంటే.. అందులో ఎన్టీఆర్ వైద్య సేవా ఆరోగ్య కార్డుకు సంబంధించిన సేవలు డిస్లే అవుతాయి. ఎన్టీఆర్ వైద్య సేవా కార్డు అప్డేషన్, ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు ప్రస్తుత స్థితిని తెలుసుకోవచ్చు. అప్డేషన్ కోసం ఫిర్యాదు నమోదు చేసి, అవసరమైన పత్రాలు అప్లోడ్

## ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు నవీకరణకు వీలు

## మన మిత్రలో అందుబాటులోకి ఆరోగ్య సేవలు

చేయొచ్చు. జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స అందిస్తున్న ఆసుపత్రులు, ఆరోగ్య సేవల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చు.

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) కింద ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటల్గా భద్రపరిచే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ (ఆభా) గురించి తెలుసా (నో యువర్ ఆభా) ఆప్షన్ ఎంచుకుని, మొబైల్, ఆధార్ నంబర్లు నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదుచేసి లాగిన్ కాగానే.. రోగి పేరు, వయసు, ఆభా సంఖ్య, చిరునామా ప్రత్యక్షమవుతాయి. ఏ ఆసుపత్రి నుంచైనా, ఎక్కడి నుంచైనా ఆరోగ్య సేవలు పొందాలనుకునేవారు 14 అంకెల ఆభా సంఖ్యను పొందే వీలు కల్పించారు.

# మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా







(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 500 కుటుంబాలకు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని అందింజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా మైనార్టీ ముస్లిం సోదరులు, సోదరీమణులందరికీ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తు, ఈ పవిత్ర మాసం ప్రతి కుటుంబానికి శాంతి, సంతోషం, సమృద్ధి తీసుకురావాలని, అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుంది, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. ముఖ్యంగా మసీదుల్లో సేవలందించే ఇమాములు, మౌజిన్లకు జీతాలు అందించే కార్యక్రమాన్ని మొదటిగా ప్రారంభించారు. అలాగే మైనార్టీల అభ్యున్నతి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మైనార్టీ పిల్లలు మంచి విద్యను పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది అని, కుటుంబాల్లో ఉన్న పిల్లల సంఖ్యను బట్టి తల్లులకు ఆర్థిక సహాయం అందించే "తల్లికి వందనం" వంటి పథకాలు అమలు చేస్తు, మహిళల సంక్షేమం కోసం బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగింది. అలాగే వృద్ధులకు అందించే పింఛన్లను రూ.3000 నుండి రూ.4000కు పెంచి వారికి ఆర్థిక భరోసా కల్పించారు, అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు తక్కువ ధరలో భోజనం అందించే కార్యక్రమం కూడా అమలు చేస్తున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సుమారు 15 వేల ముస్లిం మైనార్టీ కుటుంబాలు నివసిస్తున్నాయి, రంజాన్ పండుగను వారు ఆనందంగా జరుపుకునేందుకు మా పార్టీ నాయకులు స్వంత నిధులతో వారికి సహాయం అందిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారు అని, మైనార్టీ సోదరులు సంతోషంగా పండుగ చేసుకునేలా ప్రతి సంవత్సరం మా వంతు సహకారం అందిస్తున్నాము అని అన్నారు. మహిళలు, మైనార్టీల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోంది అని, భవిష్యత్తులో కూడా మైనార్టీల అభివృద్ధికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తామని తెలియజేస్తూ, మైనార్టీ సోదరులు, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో:- డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో..

# శ్రీరాంపురంలో శరవేగంగా అభివృద్ధి పనులు





**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గల శ్రీరాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల శ్రీరాంపురం గ్రామంలో 40 లక్షల వ్యయంతో సొసైటీ భవనము, 32 లక్షల వ్యయం తో పంచాయితీ భవనముల నిర్మాణం పూర్తికావస్తున్నాయి. అలాగే శ్రీరాంపురం గ్రామపంచాయతీ పరిధి లో 55 లక్షలు వ్యయంతో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు కూడ శరవేగంగా పూర్తి చేశారు. 10లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ ఆఫీస్ ఆవరణకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి, పూర్తి చేశామని అన్నారు. శ్రీరాంపురం గ్రామ అభివృద్ధి విషయమై పిఏసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల కేసి బాబు, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో పంచాయతీ పరిధిలో ప్రస్తుత అభివృద్ధి పనులను పూర్తి చేసామని అన్నారు, త్వరలోనే సొసైటీ భవనము, పంచాయతీ భవనము ప్రారంభిస్తామని తెలిపారు. మా గ్రామ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీకొండలమ్మను దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ఈ రోజు ఆదివారము ఆగుట వలన అధిక సంఖ్యలో షుమారు 15,000 మందికి పైగా భక్తులు శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకొన్నారు. భక్తుల సౌకర్యార్ధం త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ జరిగింది. దేవస్థానము పరిసరములను శుభ్రము చేయించి, బ్లీచింగ్ చల్లించారు. శ్రీ అమ్మవారికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాలపొంగళ్లు సమర్పించారు.

దేవస్థానం ఛైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తమ సిబ్బందితో సహా శ్రీ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవస్థానం పరిసరాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ అమ్మవారి దేవస్థానంనకు ఎంపి రాజ్యసభ నాయుకులు పాక సత్యనారాయణ విచ్చేసియున్నారు. వారికి దేవస్థాన ఛైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు సిబ్బంది స్వాగతం పలికి విశేష పూజలు చేసి ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించి, చిత్రపటం, ప్రసాదం అందజేశారు. అని దేవస్థాన ఛైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన రావ, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వైసీపీ కార్పొరేటర్లు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు

## తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, పీ వీ ఫణి కుమార్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి నగర కార్పొరేషన్‌లో అనుమతులు ఇవ్వని వైసీపీ మేయర్, వైసీపీ కార్పొరేటర్లు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ ఆదివారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, ప్రజలకు వివిధ రకాల శిక్షణలు ఇప్పించి నిరుపేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు గాను స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి హైకోర్టు ఉత్తర్వులను కూడా లెక్కచేయకుండా మచిలీపట్నం నగర కార్పొరేషన్‌లో అనుమతులు ఇవ్వని వైసీపీ మేయర్, వైసీపీ కార్పొరేటర్లు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని దుయ్యబట్టారు. అభివృద్ధికి సహకరించని వైసీపీ మేయర్, వైసీపీ కార్పొరేటర్లు పట్టాభి స్మారక భవనం నిర్మాణ విషయంలో ఎందుకు అడ్డుకుంటున్నారో అని ప్రజలు ఆలోచించుకుంటున్నారని, ప్రజలకు పట్టాభి స్మారక భవనం విషయంలో వైసీపీ మేయర్, వైసీపీ కార్పొరేటర్లు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరిల సహకారంతో మచిలీపట్నంలో వైసీపీ నాయకులు ఎన్ని అవాంతరాలు సృష్టించిన ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి తీరుతాము అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే ఎన్నికల హామీల్లో దాదాపుగా 95 శాతం అమలు చేసి చరిత్ర సృష్టించాము అన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ ఫాస్ట్ గా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చామని తెలిపారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసి ఏపీని ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సలహాలతో మంత్రి నారా లోకేష్ ఆలోచనలో వేగంతో నేడు రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చాలా కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి అన్నారు. ఒక్క విశాఖ సి ఐ ఐ సమ్మిట్‌లోనే 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు, పద్మనాభుని నరసింహం మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సుఖీభవ ఫౌండేషన్ సేవలు అమోఘం

### పెడన అదనపు ఎస్సై షేక్ బషీర్ వెల్లడి

**పెడన, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు అండగా ఉండాలని సంకల్పంతో సుఖీభవ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమోఘమైనవేని పెడన అదనపు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్(ఎస్సై- 2) షేక్ బషీర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో శ్రీ రామలక్ష్మి వీవర్స్ కాలనీలోగల పల్లా లక్ష్మమ్మ అనే వృద్ధ మహిళ నెలకు సరిపడా నిత్యవసర సరుకులను ఎస్సై -2 చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యానికి గురై తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పళ్ళ లక్ష్మమ్మ ఆమెకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమారులు కూడా మరణించడంతో దిక్కుతోచని స్థితిలో ఉండి పూట గడవని పరిస్థితి ఏర్పడడంతో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సుఖీభవ ఫౌండేషన్ అధ్యక్షుడు అద్దంకి నాగ శంకర్ ఆమెకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఇవ్వడం అభినందనీయమన్నారు. యొక్క కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా పిలవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అంతేగాక ఇంకా ఎంతోమంది నిరుపేదలకు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ యొక్క సేవా కార్యక్రమాలకు తన సహకారం కూడా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెడన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వై వి సుబ్రహ్మణ్యం వ్యవస్థాపక అధ్యక్షులు పుట్టి కృష్ణ ప్రసాద్, కొంకేపుడి పిఎసిఎస్ అధ్యక్షులు కె.నాగరాజు పట్టణ ప్రముఖ చేనేత కలంకారి వ్యాపారవేత్త అలుగూరి రామాంజనేయులు, పెడన సంఘం డైరీ డిస్ట్రిబ్యూటర్ పడమట నాగ అమృత సాగర్ ఉన్నారు.

## ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తాం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఆదివారం చల్లపల్లి నారాయణరావు నగర్ గౌసియా మస్జిద్ వద్ద మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని కమిటీ అధ్యక్షులు ఎస్ఎంఏ షరీఫ్ సత్కరించారు. మస్జీద్ పక్కన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ ప్రార్థనలు చేసి అల్పాహారం స్వీకరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ రావెళ్ల ఉదయ్ కుమార్, కమిటీ కార్యదర్శి అబ్దుల్ మతీన్, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, ఏఎంసీ డైరెక్టర్ ఇబ్రహీం, కమిటీ ప్రతినిధులు కరీముల్లా, బాజీ, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999